
ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
5
శ్రీకాకుళం
జిల్లా వార్తలు
బుధవారం 26 మార్చి 2025





ఐటీడీఏను ఏర్పాటు చేయండి

- పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి
- కదం తొక్కిన వందలాది గిరిజనులు

9

అంబరాన్ని తాకిన సిరిమాను సంబరం

- పాసిపోలమ్మకు మొక్కులు చెల్లించిన భక్తులు

9



ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతల కూపన్లను ప్రదర్శిస్తున్న అడిషనల్ ఎస్పీ వెంకటరమణ, డీఎస్పీ వివేకానంద, ఎస్ఐ సందీప్‌కుమార్, చిత్రంలో 'ఆంధ్రజ్యోతి' బ్రాంచ్ మేనేజర్ సోమశంకరరావు తదితరులు

ఉగాదికి ముందే

తలుపుతట్టిన అదృష్టం

- ఉత్సాహంగా కార్ అండ్ బైక్ రేస్ లక్కీడ్రా
- ప్రథమ బహుమతి విజేత బల్లా రామకృష్ణ
- 100 మందికి కన్సోలేషన్ బహుమతులు
- ఇలాంటి కార్యక్రమాలతో 'ఆంధ్రజ్యోతి'కి ఆదరణ: అడిషనల్ ఎస్పీ వెంకటరమణ
- పాఠకులకు మరింత ప్రోత్సాహం: డీఎస్పీ వివేకానంద

ఎచ్చెర్ల, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ఉగాదికి ముందే 'ఆంధ్రజ్యోతి' పాఠకులకు అదృష్టం తలుపుతట్టింది. ఎన్నో విలువైన కానుకలు గెలుచుకున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాలకు చెందిన పాఠకుల ఇంట సందడి కనిపించింది. 'ఆంధ్రజ్యోతి' 22వ వార్షికోత్సవం సందర్భంగా ఎచ్చెర్లలోని యూనిట్ కార్యాలయంలో మంగళవారం కార్ అండ్ బైక్ రేస్ లక్కీ డ్రా కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. శ్రీకాకుళం అడిషనల్ ఎస్పీ కె.వెంకటరమణ, శ్రీకాకుళం డీఎస్పీ సీహెచ్.వివేకానంద, ఎచ్చెర్ల ఎస్ఐ వి.సందీప్‌కుమార్‌లు లక్కీ డ్రా తీసి విజేతలను ప్రకటించారు. ప్రథమ బహుమతి విజేతైన బల్లా రామకృష్ణకు డీఎస్పీ స్వయంగా ఫోన్ చేసి మోటారు బైక్ గెలుచుకున్నట్టు చెప్పడంతో ఆయన ఉబ్బితబ్బిబయ్యారు. ద్వితీయ బహుమతి గెలుచుకున్న లంక కుమారితో ఏఎస్పీ ఫోన్‌లో మాట్లాడారు. రిఫ్రిజిరేటర్ గెలుచుకున్నట్టు చెప్పడంతో ఆమె సంతోషానికి అవధుల్లేవు. తృతీయ బహుమతి (మిగతా 9వ పేజీలో..)

ఈఏపీ సెట్ స్టడీ మెటీరియల్ పంపిణీ

నరుబుజ్జిలి,మార్చి 25 (ఆంధ్రజ్యోతి): రొట్టవలస జడ్పీ హైస్కూల్ ప్లస్‌లో ఇంటర్ ద్వితీయసంవత్సరం విద్యార్థులకు ఈఏపీసెట్ స్టడీ మెటీరియల్‌ను మంగళవారం హెచ్ఎం రామకృష్ణారావు పంపిణీచేశారు.





సారా నియంత్రణకు చర్యలు

కంచిలి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): సారా నియంత్రించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ఎక్సైజ్ శాఖ అసిస్టెంట్ కమిషనర్ పి.రామచంద్రరావు అవగాహన కల్పించారు. మంగళవారం మండలంలోని జలంత్రకోటలో నవోదయం-2 కార్యక్రమంలో భాగంగా ప్రజాప్రతినిధులు, యువతతో అవగాహణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో సీఐ కె.బేబి, ఎస్ఐలు ఎం.శ్రీనివాసరావు, జి.రమణ, సర్పంచ్ డి.బ్రహ్మానందం పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై అవగాహన

గుజరాతీపేట, మార్చి25(ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళంలోని శాంతినగర్ కాలనీ నాలుగో లైన్‌లోగల ట్రైబల్ హాస్టల్‌లో లైంగిక నేరాల నుంచి పిల్లల రక్షణ చట్టం-2012పై(పోక్సో) న్యాయ అవగాహన సదస్సు మంగళవారం ఏర్పాటుచేశారు. కార్యక్రమంలో ఒకటో జిల్లా సెషన్స్ న్యాయాధికారి పి.భాస్కరరావు, జి.ఇందిరాప్రసాద్, ఎ.రాజారావు, ఆర్.అప్పలస్వామి, జి.కృష్ణమూర్తి పాల్గొన్నారు.

రెండో సారి వేలంపాట వాయిదా

ఇచ్ఛాపురం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మునిసిపల్ వేలం పాటలు రెండోసారి కూడా వాయిదాపడ్డాయి. మంగళవారం మునిసిపల్ కమిషనర్ ఎన్.రమేష్ అధ్యక్షతన వీధి గుత్తలు, రోజువారి ఆశీలు, కబేళా, కొబ్బరిచెట్ల ఫలసాయం, గ్రంథాలయం లో పాతపేపర్లకు ప్రభుత్వంపాట రూ.23 లక్షలతో ప్రారంభమ య్యింది.పాటల్లో పాల్గొన్న ఆరుగురు రూ.27లక్షలు వరకు వచ్చి ఆపేయడంతో వాయిదాపడింది. గత ఏడాది రూ.30లక్షలకు పాడగా, గత ఏడాది కంటే పెరగాల్సిఉంది. గతం కన్నా రూ. మూడు లక్షలు తగ్గడంతో వాయిదా వేశామని, తిరిగి బుధ వారం మళ్లీ పాట నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.

రేపు మేధో సంపత్తి హక్కులపై అవగాహన

అరసవల్లి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ఎచ్చెర్లలోని అంబేడ్కర్ యూనివర్శిటీలో సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కోసం మేధోసంపత్తి హక్కులపై గురువారం అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ జీఎం శ్రీధర్ ఒకప్రకటనలో తెలిపారు. ఎంఎస్ఎంఈ యజమానులు, ఉద్యోగులు, స్టార్టప్ వ్యవస్థాపకులు, వ్యాపారవేత్తలు, పరిశోధకులు హాజరుకావచ్చని పేర్కొన్నారు.

ఆదిత్యాలయంలో ఆక్టోపస్ బృందం మాక్‌డ్రిల్



ఆలయంలోకి ప్రవేశిస్తున్న ఆక్టోపస్ బృందం సభ్యులు

అరసవల్లి/క్రైం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): అరసవల్లిలోని సూర్యనారాయణ స్వామివారి ఆలయంలో మంగళవారం రాత్రి ఆక్టోపస్ బృందం తీవ్రవాదుల దాడులు జరిగితే చేపట్టాల్సిన ఆన్‌సైట్ ఎమర్జెన్సీ సన్నద్ధతపై మాక్‌డ్రిల్ నిర్వహించింది. ఆదిత్యాలయంలో ఆక్టోపస్ ఏఎస్పీ సి.రాజారెడ్డి పర్యవేక్షణలో డీఎస్పీ మధుసూదన్ కమాండింగ్ ఆఫీసర్‌గా నాలుగుబృందం మాక్‌డ్రిల్‌లో పాల్గొంది. రాత్రి ఎనిమిదిగంటలకు ఆలయం మూసివేసిన తర్వాత పోలీసు, రెవెన్యూ,ట్రాన్స్‌కో, అగ్నిమాపకశాఖతోపాటు వివిధ శాఖల సమన్వయంతో తొమ్మిదిగంటలకు విద్యుత్‌సరఫరా నిలిపివేసి, చీకట్లో ఆలయంలోకి ఆక్టోపస్ బృందం ప్రవేశించింది. 30మంది కమాండోలు ఆలయంలోకి ప్రవేశించిన నలుగురు తీవ్రవాదుల (డమ్మీ)ను అదుపులోకి తీసుకోవడం లేదా మట్టుబెట్టడం ద్వారా వారి చేతుల్లో బందీగాఉన్న ఈవో(డమ్మీ)ను సురక్షితంగా విడిపించడం, తీవ్రవాదుల చెరనుంచి ఆలయానికి రక్షణ కల్పించేదిశగా మాక్‌డ్రిల్ చేపట్టారు.2018లో అరవసల్లి ఆలయంలో ఆక్టోపస్ ఆధ్వర్యంలో మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న మాక్‌డ్రిల్ నివేదికను ప్రభుత్వానికి అందజేయనున్నారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

నరుబుజ్జిలి,మార్చి 25(ఆంధ్రజ్యోతి):విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగాఉండాలని రొట్టవలస పాఠశాల హెచ్ఎం రామకృష్ణారావు తెలిపారు. నరుబుజ్జిలి స్టేషన్ సిబ్బంది మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు.

సంస్కరణలపై అపోహలు తొలగించండి

● ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్



విద్యాశాఖ అధికారులతో సమీక్షిస్తున్న అశోక్

కవిటి, మార్చి25(ఆంధ్రజ్యోతి): విద్యావ్యవస్థలో ప్రభుత్వం తీసుకొస్తున్న సంస్కరణలపై ప్రజలకున్న అపోహలను తొలగించాలని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ కోరారు. మంగళవారం రామయ్యపుట్టుగలో ఇచ్ఛాపురం నియోజకవర్గ ప్రత్యేకాదికారి పద్మలతతో కలిసి విద్యాశాఖాధికారులతో సమీక్షించారు. జీవో- 117 ఉపసంహరణతో కలిగే ప్రయోజనాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు వివరించాలని కోరారు. ఫౌండేషన్, మోడల్ ప్రాథమిక పాఠశాలల ఏర్పాటుపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థాయిలో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాలల నిర్వహించాలని సూచించారు. సమావేశంలో ఇచ్ఛాపురం, కవిటి, సోంపేట, కంచిలి మండల విద్యాశాఖాదికారులు పాల్గొన్నారు.

●కంచిలి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పెద్ద శ్రీరాంపురం గ్రామానికి చెందిన బాలిక పులక నక్షత్ర వైద్యం కోసం సీఎం సహాయ నిధి నుంచి మంజూరు చేసిన 21, 300 చెక్కును ప్రభుత్వ విప్ అశోక్ అందజేశారు.

నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాం

● శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్




శ్రీకాకుళం రూరల్: మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొండు శంకర్

అరసవల్లి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దుతామని ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు. మంగళవారం శ్రీకాకుళంలోని విశాఖ-ఏ కాలనీలో డ్రైనేజీ కాలువలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం స్వచ్ఛాంధ్ర కార్యక్రమం ద్వారా పారిశుధ్య నిర్వహణకు కట్టుబడిఉందని తెలిపారు.కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ప్రసాదరావు పాల్గొన్నారు.

●శ్రీకాకుళం రూరల్,మార్చి25(ఆంధ్రజ్యోతి):విద్యా విధానంలో మార్పు తీసుకురావడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చని ఎమ్మెల్యే శంకర్ తెలిపారు. శ్రీకాకుళం ఎంపీడీవో కార్యాలయంలో పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ చైర్మన్లు, హెచ్‌ఎంలతో సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ జీవో-117ను ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో సాయి ప్రత్యూష, ఎంపీడీవో బిశైలజ పాల్గొన్నారు.

నాణ్యమైన ఆహారాన్ని విక్రయించాలి

అరసవల్లి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): నాణ్యమైన ఆహారాన్ని విక్రయించాలని జిల్లా ఆహార నియంత్రణాధికారి కె.వెంకటరత్నం స్పష్టం చేశారు. గురువారం స్థానిక ఇల్లిసిపురం మెయిన్ రోడ్డులో గల హోటల్ అయ్యప్ప ఫుడ్ ఎక్స్‌ప్రెస్‌లో తనిఖీ చేశారు. అపరిశుభ్రంగా ఉన్న ఆహారాన్ని ప్రజలకు విక్రయిస్తే కఠిన చర్యలుతప్పవని హెచ్చరించారు.పండ్లరసాలను ఐస్‌తో కలిపి సేవించరాదని సూచించారు. ఆయన వెంట అసిస్టెంట్ ఫుడ్ కంట్రోల్ అధికారి కె.లక్ష్మి ఉన్నారు.





విజయవాడలో కలెక్టర్ల సదస్సు

శ్రీకాకుళం, మార్చి 25(ఆంధ్రజ్యోతి):విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుఆధ్వర్యంలో మంగళవారం కలెక్టర్ల సదస్సు ప్రారంభమైంది. తొలిరోజు ప్రభుత్వం చేపడుతున్నఅంశాలు,స్వర్ణాంధ్ర-2047లక్ష్యాలు, పీ-4 సర్వే, గ్రీవెన్స్‌కు అందిన వినతులు, వాటి పరిష్కారానికి తీసుకున్న చర్యలపై సీఎం సమీక్షించారు. బుధవారం శ్రీకాకుళంజిల్లాలో ప్రగతిపై తీసుకోవాల్సిన చర్యలు, శాంతిభద్రతలు, నేరాల అదుపునకు చేపట్టాల్సిన చర్యలపై సీఎంకు కలెక్టర్,ఎస్పీ వివరించనున్నారు. తొలిరోజు సమావేశంలో వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎస్పీ మహేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

పన్ను చెల్లింపుపై 50 శాతం రాయితీ

ఆమదాలవలస/శ్రీకాకుళం అర్బన్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పన్ను బకాయిదారులకు రాష్ట్ర ప్రభుత్వం రాయితీ కల్పించింది. మునిసిపాలిటీలు, కార్పొరేషన్ పరిధిలో నివసిస్తున్న ప్రజలకు 2024 ఏప్రిల్ ఒకటి నుంచి 2025 ఏప్రిల్ 31 ఏడాదికి గాను చెల్లించే ఆస్తి పన్నులో 50 శాతం వడ్డీ రాయితీ ఇస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం వడ్డీ చెల్లించిన వారికి తర్వాత పన్ను చెల్లింపులో రాయితీ మినహాయించనున్నట్లు కమిషనర్ పీవీవీ ప్రసాదరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ఉపాధ్యాయుల సస్పెన్షన్ రద్దుచేయాలి

గుజరాతీపేట, మార్చి 25(ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్ష కేంద్రాల్లో మాస్ కాపీయింగ్ పేరిట జిల్లాలో 14 మంది ఉపాధ్యాయులపై సస్పెన్షన్లకు గురిచేయడాన్ని నిరసిస్తూ ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి వేదిక ఖండించింది. తక్షణమే అక్రమ సస్పెన్షన్లు రద్దు చేయాలని కోరింది. ఈమేరకు మంగళవారం శ్రీకాకుళంలోని డీఈవో కార్యాలయం వద్ద మంగళవారం ఉపాధ్యాయసంఘాల నాయకులు టి.మురళీమోహన్‌రావు, చౌదరి రవీంద్ర, ఎం.మదన్‌మోహన్ నిరసన తెలిపారు.

●కవిటి, మార్చి25 (ఆంధ్రజ్యోతి): కుప్పిలి పాఠశాలలో జరిగిన పరీక్షకు సంబంధించి 14 మంది ఉపాధ్యాయులపై అక్రమంగా సస్పెన్షన్‌ను రద్దుచేయాలని కవిటి మండల ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య సభ్యులు డిమాండ్ చేశారు. మంగళవారం ఇద్దివానిపాలెం పాఠశాల ఆవరణలో జిల్లా సమాఖ్య పిలుపుమేరకు ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరయ్యారు.

గంజాయి కేసులో ముగ్గురి అరెస్టు

ఆమదాలవలస, మార్చి 25(ఆంధ్రజ్యోతి):గంజాయికేసులో ముగ్గురిని పోలీసులు అరెస్టుచేశారు. ఆమదాలవలస ఎస్ఐ ఎస్.బాలరాజు కథనం మేరకు..ఆమదాలవలసలోని కంద్రపేటవీధి వెనుక శ్మశానవాటిక వద్ద ఏడుగురు వ్యక్తులు సుమారు ఐదుకిలోల గంజాయితో 2024 అక్టోబరు 27న అప్పటి ఎస్ఐ కె.వెంకటేష్ సిబ్బందితో దాడిచేసి పట్టుకొనేందుకు ప్రయత్నించారు. ఈమేరకు అప్పట్లో ఆ ఏడుగురిపై కేసు నమోదుచేశారు. ఇందులో ముగ్గురు పారిపోగా, నలుగురిని అప్పట్లో అరెస్టుచేశారు. ఈకేసుల్లో అప్పట్లో పారిపోయిన శ్రీకాకుళం నానుబాలవీధికి చెందిన తమ్మినేని సాయి, శ్రీకాకుళం దమ్మలవీధికి చెందిన మైపల్లి రాంబాబు, ఆమదాలవలస వాంబేకాలనీకి చెందిన పాలకొండ చిన్నలుగా గుర్తించారు. వీరిని మంగళవారం అరెస్టు చేసి ఆమదాలవలస సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

రణస్థలం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): రణస్థలం -కోష్ఠ మధ్యలో శ్రీకృష్ణ ఆలయం సమీపంలో జాతీయరహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కొవ్వాడ గ్రామానికి చెందిన ఎస్‌పీ రమణకు తీవ్ర గాయాలయ్యాయి.కొవ్వాడ నుంచి ద్విచక్రవాహనంపై రణస్థలంవస్తున్న రమణ ఆలయం సమీపంలో ముందు వెళ్తున్న లారీని వెనుక నుంచి ఢీకొనడంతో గాయపడినట్లు పోలీసులు తెలిపారు. ఈమేరకు శ్రీకాకుళంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని చెప్పారు. ఎస్ఐ ఎస్.చిరంజీవి కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.







14 కేజీల గంజాయితో ముగ్గురి అరెస్టు

పలాసరూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): విశాఖపట్నం డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ రైల్వే పోలీసు రామచంద్రరావు ఆదేశాల మేరకు మంగళవారం రైల్వే జీఆర్పీ ఎస్ఐ ఎస్‌కె షరీఫ్ నేతృత్వంలో పలాస రైల్వే స్టేషన్‌లో మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గంజాయి తరలిస్తూ ముగ్గురు పట్టుబడ్డారు. ఎస్ఐ తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. తమిళనాడు రాష్ట్రానికి చెందిన త్యాగు, విఘ్నేశ్, అజిత్ ఒడిశా రాష్ట్రం పర్లాకిమిడి నుంచి పలాస రైల్వేస్టేషన్ మీదుగా తమిళనాడుకు సుమారు రూ.74వేల విలువైన 14.8 కేజీల గంజాయిని తరలిస్తున్నారు. ఈ నేపథ్యంలో తనిఖీ చేసి నిందితులు ముగ్గురిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామని తెలిపారు. డబ్బు సంపాదించాలనే ఆశతో యువత గంజాయి స్మగ్లింగ్ బారిన పడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. గంజాయి తరలిస్తే కఠిన చర్యలు తప్పవని, ప్రతి రోజు రైల్వేస్టేషన్‌లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ షరీఫ్ తెలిపారు.

స్వగ్రామానికి చేరుకున్న మృతదేహం


నారాయణస్వామి(ఫైల్)

సంతబొమ్మాళి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): సౌదీ అరేబియాలో మృతి చెందిన తెలగపేటకు చెందిన దున్న నారాయణస్వామి (47) మృతదేహం మంగళవారం స్వగ్రామానికి చేరుకుంది. కొంతకాలం కిందట జీవనం కోసం ఆయన సౌదీ అరేబియాకి వెళ్లి అక్కడ ఒక ప్రైవేటు కంపెనీలో పనిచేస్తున్నాడు. అక్కడ అనారోగ్యానికి గురై ఈనెల 12న మృతి చెందాడు. అతని మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు కేంద్ర పౌరవిమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రత్యేక చొరవ తీసుకుని దేశానికి రప్పించారు. విశాఖ విమానాశ్రయానికి మృతదేహం రాగా, అంబులెన్స్‌లో స్వగ్రామానికి తీసుకువచ్చి అంత్య క్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య ఇద్దరు పిల్లలున్నారు.

వేర్వేరు చోట్ల విద్యుదాఘాతంతో ఇద్దరి మృతి

జిల్లాలో వేర్వేరు చోట్ల మంగళవారం విద్యుదాఘాతానికి గురైన ఘటనల్లో ఇద్దరు మృతిచెందారు. దీంతో ఆయా కుటుంబాల్లో విషాదం నెలకొంది.

మోటారు స్విచ్ ఆఫ్ చేస్తుండగా...

శ్రీకాకుళంక్రైం,మార్చి25 (ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళంలోని దేశెల్ల వీధికి చెందిన ఎం.ఆనందరావు(47) జిల్లా పరిషత్ రోడ్‌లో ఉన్న గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య విభాగం పర్యవేక్షణ ఇంజనీర్ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. విధి నిర్వహణలో భాగంగా మంగళవారం ఉదయం 10.15 గంటలకు నీటి ట్యాంక్‌ను నింపేందుకు కార్యాలయం ఆవరణలో ఉన్న మోటారు స్విచ్ వేశాడు. ట్యాంక్ నిండిపోవడంతో మోటారు స్విచ్ ఆఫ్ చేస్తుండగా విద్యుదాఘాతానికి గురై కుప్పకూలిపోయాడు. పడిపోయిన శబ్దం రావడంతో తోటి ఉద్యోగులు వెళ్లి చూసేసరికి అచేతనంగా కనిపించాడు. అక్కడి సిబ్బంది 108కి సమాచారం అందించడంతో వారు అక్కడకు చేరుకుని ఆనందరావును పరీక్షించగా అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. ఈ విషయం తెలుసుకున్న ఆనందరావు కుటుంబ సభ్యులు చేరుకుని విలపించారు. వన్‌టౌన్ ఎస్ఐ ఎం.హరికృష్ణ సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి మృతదేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించారు. ఆనందరావు భార్య దుర్గ ఫిర్యాదు మేరకు ఎస్ఐ హరికృష్ణ కేసు నమోదు చేశారు. ఆనందరావుకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

విచ్చిన కరెంట్ తీగలకు తగిలించడంతో...


మణికుమార్ (ఫైల్)

బూర్జ, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): చీడివలసలో విద్యుదా ఘాతానికి గురై ఒకరు మృతిచెందాడు. గ్రామస్థులు, పోలీసుల కథనం మేరకు.. చీడివలసకు చెందిన బూరి మణికుమార్ (24) నూతనంగా నిర్మించిన ఇంటి గోడలకు తడిపేందుకు ముందుకొచ్చాడు ఆ సమయంలో ఇనుప నిచ్చెనను కరెంట్ తీగలకు తగిలించడంతో విద్యుదాఘాతానికి గురయ్యాడు. గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. ఐటీఐ చదువుతున్న మణికుమార్ గ్రామంలో అందరితో సరదాగా ఉండేవాడు. తండ్రి దుర్గారావు, తల్లి కేసరి కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. ఈ మేరకు ఎస్ఐ ప్రవళ్లిక కేసు నమోదుచేశారు.

పెట్రోల్ పోసి.. సిరిసిమ్మ దుంగలకు నిప్పుపెట్టి

బూర్జ, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): బూర్జలో ఓ వ్యక్తి సిరిసిమ్మ చెట్టు దుంగలపై మంగళవారం పెట్రోల్ పోసి నిప్పు అంటించాడు. పోలీసుల కథనం మేరకు.. బూర్జకు చెందిన ఓ వ్యక్తి రెండేళ్లుగా ప్రభుత్వ స్థలం ఆక్రమణకు ప్రయత్నిస్తున్నాడు. ఇందులో భాగంగా గత ఏడాది ఆ స్థలంలో షెడ్ వేసి ఆక్రమించే ప్రయత్నం చేయగా రెవెన్యూ అధికారులు తొలగించారు. ఈ నేపథ్యంలో ఆ స్థలానికి ఆనుకుని ఉన్న పంచాయతీకి చెందిన ఓ సిరిసిమ్మ చెట్టును సిబ్బంది ఇటీవల నరికి దుంగలు అక్కడ ఉంచారు. ఈ నేపథ్యంలో ఆ స్థలాన్ని ఆక్రమించాలన్న ఉద్దేశంతో ఉన్న సదరు వ్యక్తి పదివేల రూపాయలు విలువైన దుంగలపై పెట్రోల్ పోసి నిప్పుపెట్టాడు. స్థానికుల సమాచారం మేరకు పోలీసులు మంగళవారం ఘటనా స్థలాన్ని పరిశీలించారు. సదరు వ్యక్తి స్టేషన్‌కు వచ్చి వివరాలు తెలియజేయాలని కుటుంబ సభ్యులకు పోలీసులు సూచించారు.

టీడీపీ సీనియర్ నేత చిట్టిబాబు మృతి


చిట్టిబాబు (ఫైల్)

హిరమండలం/ఎల్ఎన్‌పేట, మార్చి 25(ఆంధ్రజ్యోతి): టీడీపీ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ గవర పద్మావతి భర్త చిట్టిబాబు(67) మంగళవారం ఉదయం గుండెపోటుతో మృతిచెందారు. ఉదయం వరకు ఆరోగ్యంగా ఉన్న చిట్టిబాబు ఇంట్లోనే గుండెపోటుకు గురవడంతో స్థానిక ఆసుపత్రికి తీసుకువచ్చినప్పటికే మృతి చెందినట్లు వైద్యాధికారి ఫరూక్ హుస్సేన్ తెలిపారు. ఈయన పాడలి సర్పంచ్‌గా వ్యవహరించారు. చిట్టిబాబు కుటుంబ సభ్యులను కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు ఫోన్‌లో పరామర్శించారు. ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, టీడీపీ జిల్లా అధ్యక్షుడు కలమట వెంకటరమణమూర్తి, జడ్పీటీసీ పి.బుచ్చిబాబు, టీడీపీ నేతలు యాళ్ల నాగేశ్వరరావు, సుభలయ సర్పంచ్ లంక రోజారాణి తదితరులు పరామర్శించారు.

పట్టణానికి త్వరితగతిన తాగునీరందించాలి

● ఎమ్మెల్యే గౌతు శిరీష


పలాస: ఉద్దానం రక్షిత నీటి పథకం ఏర్పాటుపై ఎమ్మెల్యే శిరీషకు వివరిస్తున్న డీఈఈ ఆశాలత

పలాస, మార్చి 25(ఆంధ్రజ్యోతి): పలాస-కాశీబుగ్గ మునిసిపాలిటీకి వేసవిలో తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, ఉద్దానం రక్షిత నీటి పథకాన్ని త్వరితగతిన ప్రారంభించి కుళాయిల ద్వారా నీరందించాలని ఎమ్మెల్యే గౌతు శిరీష కోరారు. ఈ మేరకు మంగళవారం ఉద్దానం రక్షిత నీటి పథకం డీఈఈ ఆశాలత, మునిసిపల్ కమిషనర్ ఎన్.రామారావు, డీఈఈ కనకరాజు తదితరులు క్షేత్రస్థాయిలో సర్వే చేపట్టారు. ● శాసనంలో తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానిక మహిళలు ఎమ్మెల్యే శిరీష దృష్టికి తీసుకువెళ్లారు.

● కాశీబుగ్గ, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): జీడి రైతులు సాగు చేస్తున్న జీడి పిక్కలకు మద్దతు ధర కల్పించే దిశలో చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గౌతు శిరీష హామీ ఇచ్చారు. మంగళ వారం స్థానికంగా ఓ కల్యాణ మండపంలో ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో జీడి మామిడి, కొబ్బరి పంటలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో పీసీఎంఏ అధ్యక్ష, కార్యదర్శులు మల్ల శ్రీనివాసరావు, టంకాల రవిశంకర్ గుప్తా, టెక్కలి సంయుక్త ఉద్యానవన శాఖాధికారి కె.శైలజ, పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.

● పలాసరూరల్, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలు అందించి వారిలో నమ్మకం పెంచాలని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. రెంటికోట పీ హెచ్‌సీకి గ్లో సంస్థ అందించిన ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్‌ను మంగళవారం ఆమె అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు కుత్తుమ లక్ష్మణ కుమార్, పీరికట్ల విఠల్, దువ్వాడ సంతోష్, వైద్యులు టి.సునీల్ కుమార్, మౌనిక పాల్గొన్నారు. ● విద్యతోనే ఉన్నతమైన సమాజం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. బ్రాహ్మణతర్లా హైస్కూల్‌లో మంగళవారం రూ.60 వేలతో పూణేకు చెందిన వైఫోర్డి ఫౌండేషన్, హిందుస్తాన్ కోకోకోలా బేవరేజెస్, గ్లో సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్‌వో ప్లాంట్‌ను ప్రారంభించారు. హెచ్ఎం ఎస్‌వీ రమణారావు, తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ ఆర్.బాలశంకరం తదితరులు పాల్గొన్నారు.

● హరిపురం మార్చి25 (ఆంధ్రజ్యోతి): మందస లో పీఏసీఎస్ భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని సీఈవో దత్తి సత్యనారాయణ కోరారు. మంగళవారం పలాస టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే శిరీషను కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో డీసీసీబీ బ్యాంకు మేనేజర్, పలువురు నేతలు తదితరులు పాల్గొన్నారు.

ఉప సర్పంచ్‌పై అవిశ్వాస తీర్మానం

● ఆర్డీవోకు వైసీపీ నేతల ఫిర్యాదు

నరసన్నపేట, మార్చి 25(ఆంధ్రజ్యోతి): నరసన్నపేట మేజర్ పంచాయతీ ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబుపై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి తొలగించాలని వైసీపీ నాయకులు కోరారు. ఈ మేరకు శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూషకు మంగళవారం ఫిర్యాదు చేశారు. వైసీపీ మద్దతుతో వార్డు సభ్యుడిగా గెలుపొందిన కృష్ణబాబు కు ఉప సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. అయితే గత ఏడాది సాధారణ ఎన్నికల్లో పార్టీలో అంతర్గత విభేదాల కారణంగా కృష్ణ బాబు టీడీపీ లో చేరారు. అప్పటి నుంచి ఆయనపై గుర్రుగా ఉన్న వైసీపీ శ్రేణులు ఉప సర్పంచ్ పదవి నుంచి తొలగించేందుకు యత్నాలు చేపట్టారు. ఇటీవల వైసీపీ నాయకులు సమావేశం నిర్వహించి కృష్ణబాబును ఉప సర్పంచ్ పదవినుంచి తొలగించేందుకు నిర్ణయించారు. ఈ నేపథ్యంలో ఆర్డీవోను కలిసి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళి, పలువురు నరసన్నపేట పంచాయతీ వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మత్స్యకారుల సంక్షేమానికి కృషి: ఎంజీఆర్


రిజర్వాయర్‌లో చేప పిల్లలను విడిచిపెడుతున్న ఎమ్మెల్యే గోవిందరావు

హిరమండలం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): మత్స్యకారుల సంక్షమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మంగళవారం హిరమండలం వంశధార రిజర్వాయర్‌లో ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా వివిధ రకాల 4,856 లక్షల చేప పిల్లలను విడిచిపెట్టారు. మత్స్యకారుల జీవనోపాధికి చేపపిల్ల పెంపకాన్ని ప్రోత్సహిస్తోందన్నారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖాధికారి పీవీ శ్రీనివాసరావు, ఏడీ వైవీ సత్యనారాయణ, ఎఫ్‌డీవో ఎస్ ముసలినాయుడు, టీడీపీ నేతలు యాళ్ల నాగేశ్వరరావు, తూలుగు తిరుపతి రావు, సర్పంచ్ లంక రోజారాణి, ఎంపీటీసీ చింతాడ బుడు పాల్గొన్నారు.

జాబ్‌మేళాను వినియోగించుకోండి: బగ్గు


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి

నరసన్నపేట, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం సీడాప్, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాబ్‌మేళాలను యువత సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి కోరారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళాను ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.లత, సీడాప్ ప్రతినిధి రమణమూర్తి, హెచ్‌ఆర్‌ఏలు శిరీష, టీడీపీ సమన్వయకర్త బగ్గు అర్చన పాల్గొన్నారు. ● టీడీపీ సభ్యత్వం పొందడం ద్వారా సమాజంలో గుర్తింపు వస్తుందని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి అన్నారు. మంగళవారం భవానీపురంలో టీడీపీ సభ్యత్వ గుర్తింపు కార్డులను పంపిణీ చేశారు. నేతింటి విశ్వేశ్వరరావు, గొద్దు చిట్టిబాబు, ఉప సర్పంచ్ సాసుపల్లి కృష్ణబాబు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

శ్రీముఖలింగేశ్వరుని గ్రామోత్సవం

జలుమూరు, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): శ్రీముఖలింగంలోని శ్రీముఖలింగేశ్వర స్వామి గ్రామోత్సవం మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఫాల్గుణ బహుళ ఏకాదశిని పురస్కరించుకుని ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ ఈవో పి.ప్రభాకరరావు పాల్గొన్నారు.

● నంది గాం, మార్చి 25(ఆంధ్రజ్యోతి): పెంటూరులో వల్లీ దేవసేన సమేత సుబ్రహ్మణ్య స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించారు. మాధవరావు, రాజేశ్వరి, ఏపీపీ ఠాగూర్, శైలజ దంపతుల ఆధ్వర్యంలో పురోహితులు రేజేటి బోసుబాబు, సహాయకులు ఎం.రమేష్‌శర్మ పర్యవేక్షణలో విశేష కార్యక్రమాలు చేపట్టారు.

గతేడాది కన్నా తగ్గిన పంచాయతీ ఆశీలు ఆదాయం

నరసన్నపేట, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): నరసన్నపేట మేజర్ పంచాయతీలో ఆశీలు వేలంలో సిండికేట్లదే పైచేయిగా నిలిచింది. ఇప్పటి వరకు నాలుగు పర్యాయాలు వేలం పాటలను వాయిదా వేసిన పంచాయతీ అధికారులు మంగళవారం ఐదోసారి నిర్వహించారు. ప్రభుత్వ ధరకు దగ్గరగా కాంట్రాక్టర్లు వేలం పాడ డంతో అధికారులు ఖరారు చేశారు. 2024-25లో డైలీ మార్కెట్ రూ.19.60 లక్షలు కాగా ఈ ఏడాది రూ.18.20 లక్షలకు నిర్ణయించారు. వారపు సంత రూ. 3.75లక్షలకు, చేపలు మార్కెట్ రూ.2.75 లక్షలకు, కార్ట్, బస్టాండ్ రూ. 6.90లక్షలకు ఖరారు చేశారు. గతేడాదితో పోల్చుకుంటే పంచాయతీ ఆదాయం సుమారు రూ.3లక్షలు తగ్గింది. ఇదిలా ఉండగా ఆశీలు వేలంపాటలో అధికార పార్టీ నాయకులతో వైసీపీ నేతలు కుమ్మక్కైనట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఉగాదికి ముందే తలుపుతట్టిన అదృష్టం

(ఐదో పేజీ తరువాయి)

పొందిన పేడాడ లలితకుమారితో ఎచ్చెర్ల ఎస్‌ఐ వి.సందీప్‌కుమార్ ఫోన్‌లో మాట్లాడి మీకు కలర్ టీవీ వచ్చిందని చెప్పడంతో ఆమె సంతోషాన్ని వ్యక్తంచేసింది. వీరితో పాటు మరో 100 మందికి కన్సోలేషన్ బహుమతులను ప్రకటించారు. కార్యక్రమంలో 'ఆంధ్రజ్యోతి' బ్రాంచ్ మేనేజర్ ఆర్.సోమశంకరరావు, ఎడిషన్ ఇన్‌చార్జి పి.బయపరెడ్డి, స్టాఫ్ రిపోర్టర్ టి.సురేష్‌బాబు, డీసీఎం పి.అనంతకుమార్, ఏబీఎన్ స్టాఫర్ బి.రమేష్, సర్క్యులేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



ప్రథమ బహుమతి విజేత బల్లా రామకృష్ణకు ఫోన్ చేసి చెబుతున్న డీఎస్పీ వివేకానంద

విజేతల వివరాలు...

- **ప్రథమ బహుమతి:** బల్లా రామకృష్ణ, డోర్ నెంబరు 9-15-13, బోయి వీధి, వైఎస్ఆర్ స్ట్రీట్, విజయనగరం
- **ద్వితీయ బహుమతి:** లంక కుమారి, డోర్ నెంబరు 43-63/ఎ, జూబ్లీరోడ్, బొబ్బిలి, విజయనగరం జిల్లా
- **తృతీయ బహుమతి:** పేడాడ లలితకుమారి, డోర్ నెంబరు 10-102, పెదవీధి, చీమలవలస, ఆమదాలవలస మండలం, శ్రీకాకుళం జిల్లా.

పాఠకులను ప్రోత్సహించే కార్యక్రమం..



పాఠకులను ప్రోత్సహించేందుకు 'ఆంధ్రజ్యోతి' ఇలాంటి డ్రాలు నిర్వహించడం అభినందనీయం. ఈ పత్రిక సామాజిక బాధ్యతను నిర్వహిస్తూనే, పాఠకులను ఉత్సాహపరిచేలా కార్ అండ్ బైక్ రేస్ లక్కీ డ్రాలను నిర్వహించడం హర్షణీయం. పాఠకులకు గుర్తింపుగా బహుమతులు అందజేయడం శ్లాఘనీయం. ఇలాంటి కార్యక్రమాలతో పత్రికకు మరింత ఆదరణ పెరుగుతుంది. అదృష్టం కొద్దిమందినే వరించినా, వేలాది మంది పాఠకులు డ్రాలో పాల్గొనడం విశేషం. మూడు జిల్లాల నుంచి వేలాది మంది కూపన్లను పంపించారంటే చాలా మంది పాఠకులు ఈ కాన్సెప్ట్ పట్ల ఆసక్తి చూపుతున్నట్టు అర్థమవుతుంది. ఎంత ఎక్కువమంది పాఠకులు ఈ డ్రాలో పాల్గొంటే అంత స్థాయిలో పత్రికపై ఉన్న అభిమానానికి తార్కాణం.

-కె.వెంకటరమణ, అడిషనల్ ఎస్పీ, శ్రీకాకుళం

ఇదో మంచి కార్యక్రమం..



ఇదో మంచి కార్యక్రమం. నిత్యం సమస్యలపై స్పందిస్తూ, వినూత్న కథనాలు ఇస్తూ నిత్య నూతనంగా ఉంటున్న 'ఆంధ్రజ్యోతి' తన పాఠకులను ఆదరించేలా కారు అండ్ బైక్ రేస్ లక్కీ డ్రా నిర్వహించడం విశేషం. పాఠకులకు బహుమతులు అందజేయడంతో వారిని మరింత ప్రోత్సహిస్తుంది. ఇలాంటి కార్యక్రమాలతో పాఠకుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

-సీహెచ్.వివేకానంద, శ్రీకాకుళం డీఎస్పీ

చాలా ఆనందంగా ఉంది..



చాలా ఆనందంగా వుంది. ఐదేళ్లుగా ఆంధ్రజ్యోతి పేపర్ చదువుతున్నాను. ఏడాది సబ్‌స్క్రిప్షన్ తీసుకుంటున్నాను. ఆంధ్రజ్యోతి కథనాలు ఆకట్టుకుంటాయి. ఇటీవల కాలంలో పరిశోధనాత్మక కథనాలతో పాటు అన్యాయాలు, అక్రమాలపై బాగా స్టోరీలు వస్తున్నాయి. ఆదివారం ప్రత్యేక సంచిక చాలా బావుంటుంది. భవిష్యత్తులో కూడా మరిన్ని మంచి కథనాలు రావాలి. ఆంధ్రజ్యోతి దినపత్రిక అభిమానిగా తాను గతంలో కూడా కార్‌రేస్, బైక్‌రేస్ లక్కీ డ్రాలో పాల్గొన్నాను. ఈ ఏడాది తొలి బహుమతి లభించింది.

-బి.రామకృష్ణ, ప్రథమ బహుమతి విజేత, విజయనగరం

రెండు దశాబ్దాలుగా 'ఆంధ్రజ్యోతి' చదువుతున్నాం..



నేను రెండు దశాబ్దాల నుంచి 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక చందాదారుని. ప్రతిరోజూ క్రమం తప్పకుండా పేపరు చదువుతా. మహిళల విజయాలకు సంబంధించిన వార్తలు నాలో స్ఫూర్తిని రగిలిస్తుంటాయి. గతంలో కూడా నాకు రెండుసార్లు కుక్కర్లు, సిల్వర్ కాయిన్లు బహుమతులుగా వచ్చాయి. ఇప్పుడు రెండో బహుమతి కింద ఫ్రిజ్ గెలుచుకున్నామని శ్రీకాకుళం ఆంధ్రజ్యోతి కార్యాలయం నుంచి ఫోన్ రాగానే ఎంతో సంతోషించా. నేను అంగన్వాడీ కార్యకర్తగా పనిచేస్తున్నాను. నా భర్త శ్రీనివాసరావు గ్యాస్ కంపెనీలో పనిచేస్తున్నారు. ఆయనకు 'ఆంధ్రజ్యోతి' దినపత్రిక అంటే చాలా ఇష్టం.

-లంక కుమారి, ద్వితీయ బహుమతి విజేత, బొబ్బిలి

చాలా సంతోషంగా ఉంది..



నాకు తృతీయ బహుమతిగా కలర్ టీవీ రావడం చాలా సంతోషంగా ఉంది. పాఠకులను ప్రోత్సహించేలా లక్కీ డ్రా నిర్వహించడం, బహుమతులు అందజేయడం నిజంగా ఆనందమే. 'ఆంధ్రజ్యోతి' పాఠకురాలిగా ఎంతో గర్వపడుతున్నా. భవిష్యత్‌లో ఈ సంస్థ మరింత అభివృద్ధి చెంది, మాలాంటి పాఠకులకు మరింత ప్రోత్సహించేలా కార్యక్రమాలను రూపొందించాలి.

-పేడాడ లలితకుమారి, తృతీయ బహుమతి విజేత, చీమలవలస, ఆమదాలవలస

కన్సోలేషన్ బహుమతి విజేతల వివరాలు..

1. బీహెచ్.ఉదయ భాస్కర్, శ్రీనివాసనగర్, సాలూరు
2. సూర ప్రకాశరావు, 4 రోడ్ల జంక్షన్, కింతలి గ్రామం
3. ఈ.ఎస్ సుధాకర్ మంగళివీధి, గాజులరేగ, విజయనగరం
4. కొండదాసుల నీలకాంత్, కార్జివీధి, ఇచ్ఛాపురం,శ్రీకాకుళం,
5. ఎం. రమేష్ (ప్లాట్ నెం 409. సాయి విహార్), పీఎన్ కాలనీ శ్రీకాకుళం
6. కూరాడ సత్యనారాయణ, వజ్రివీధి, బొబ్బిలి
7. ధర్మాన రాజు వైఫ్‌ఆఫ్ సుబ్బారావు, నామాకాలనీ, నౌపడ
8. టి.సోమశేఖర్, చిన్నబడాం, పలాస
9. మట్టా అమ్మాజి, మహలక్ష్మినగర్, కొత్త దుప్పాడ, విజయనగరం
10. నౌదానరి గోవిందరావు, ప్లాట్ నెంబరు 137, నర్సిపురం, పార్వతీపురం
11. జి.కొండరాజు,అయ్యకోనేరు గట్టు, విజయనగరం
12. ఎస్.భాస్కర్‌రావు, ప్లాట్ నెం -6, సత్యసాయిబజన మండలి, శ్రీకాకుళం
13. డొల్లు సత్యంనాయుడు, నాయుడు వీధి, పార్వతీపురం
14. ఇహిత పాణిగ్రహి, పెద్ది బృందావన కాలనీ, కంచిలి
15. కుషాల్ వెంకట సాయి, ఆంజనేయపురం, చీపురుపల్లి
16. టి.జయప్రసాద్,చిన్ననీలావతి, పలాస
17. సాయి మహిమాన్విత, కోవెల వీధి, అరసవల్లి
18. ఈపు విజయకుమార్, గురజాడ స్కూల్ దగ్గర, విజయనగరం
19. గోపుశెట్టి సత్యనారాయణ, సాయినగర్‌కాలనీ, పార్వతీపురం
20. బైరి శ్రీనివాసరావు, రచ్చబండ వీధి, బైరవానిపేట, శ్రీకాకుళం
21. కానపాత్రుని అప్పారావు, రావివలస, గరుగుబిల్లి మండలం
22. ఎస్.కూర్మనాథరావు, చిన్నవీధి, కనుగులవలస, ఆమదాలవలస
23. దుప్పల హేమాచలం, గాంధీనగర్, పలాస
24. చిట్టి లక్ష్మణరావు, రామ మందిరం, శిలగాం సింగువలస
25. ద్వారపు రెడ్డి జ్యోతి, బైపాస్ కాలనీ, పార్వతీపురం
26. షేక్ సిరాజుద్దిన్, మస్తాన్ వీధి, విజయనగరం
27. పెంట భాస్కరరావు పెద్దవీధి, కామన్నవలస, బాడంగి
28. బోయిన భాస్కరరావు, నియర్ బస్టాండ్, నరసన్నపేట
29. గుడ్ల ధనలక్ష్మి, మెయిన్‌రోడ్ బోరుభద్ర
30. కుప్పిలి దుర్యోధన, గైనాటి వీధి, శ్రీకాకుళం
31. కాద్రాగుల సుజాత, కంచరవీధి పార్వతీపురం
32. బి.బిందుభారతి, గోదావరి వీధి, విజయనగరం
33. సనపల లక్ష్మీగోపాల్, చిన్నవీధి, చీమలవలస, ఆమదాలవలస
34. రత్నాల ఈశ్వరరావు, ఏపీహెచ్‌బీ కాలనీ, శ్రీకాకుళం
35. బోయిన శ్రీనివాసరావు, ఆదివారంపేట, నరసన్నపేట
36. వెంకుమహంతి కళ్యాణి, కరణాలవీధి, జలుమూరు
37. గుగ్గిలపు నరసింగురావు, గుగ్గిలపు వీధి, మరడాం
38. పతివాడ నందీశ్వరరావు, బండివీధి, నరసన్నపేట
39. బైరి శ్రీనివాసరావు, బైరివానిపేట, శ్రీకాకుళం
40. యాలూరు రామలక్ష్మి, గార వీధి, ఇలిసిపురం, శ్రీకాకుళం
41. కుప్పిల నీరజ, ఎం.ఐ.జీ -286, జిల్లాపరిషత్ డౌన్ కాలనీ, శ్రీకాకుళం
42. తాళ్లభద్ర సంతోష్, చింతాడ వీధి, నందిగాం
43. బూరెల్లి కోదండరావు, పిడిమందస, మందస
44. బెహరా ఉమామహేశ్వరరావు, కొత్తవీధి, రాయగడరోడ్, పార్వతీపురం
45. బీవీ రమణ, రాజీవ్‌కాలనీ, విజయనగరం
46. జె.బువిజ సారిక, బ్రాహ్మణవీధి, సత్యవరం, నరసన్నపేట
47. సంపతిరావు యువరాజు, పెద్దవీధి, లింగాలవలస, టెక్కలి
48. కె.అర్చన మెయిన్ వీధి, కొమరాడ
49. నెయ్యల ప్రదీప్‌కుమార్, మొండింకల్, పార్వతీపురం
50. పెద్దిపాటి లక్ష్మీనారాయణ, హరిజన వీధి, బూరగాం
51. కె.రాజేశ్వరి, మెయిన్ వీధి, శ్రీకాకుళం
52. నక్క లక్ష్మణరావు, నక్కవీధి, చినకొంగరాం, ఎచ్చెర్ల
53. కాకర్ల సూర్యరావు, లచ్చయ్యపేట, రాజాం
54. బి.భాస్కరరావు, వెలమవీధి, శ్రీకూర్మం
55. ఎం.నిహంత సాయి, నక్కలపేట పాలకొండ
56. దోంతంశెట్టి ఝాన్సీలక్ష్మి, తారకరామ కాలనీ, కణపాక, విజయనగరం
57. పల్లా పారినాయుడు, వీరఘట్టంరోడ్, నియర్ ఫైర్‌స్టేషన్, పాలకొండ
58. ఎస్.నారాయణమూర్తి, రోటరీనగర్, టెక్కలి
59. బెలగాం గణేశ్వరరావు, పద్మావతినగర్ లైన్, విజయనగరం
60. బోకర నారాయణరావు, ఎన్టీఆర్ నగర్, టెక్కలి
61. తప్పిటి అప్పడు, రిటైర్డ్‌టీచర్, బంగారమ్మకాలనీ, సాలూరు
62. కెల్ల రాజారావు, ఎస్సీ కాలనీ, కెల్ల గ్రామం, గుర్ల
63. పానుగంటి శివసిద్ధి రాజరాజేశ్వరి, బాబామెట్ట, విజయనగరం
64. భాగవతుల జగన్నాథరావు, కస్పావీధి, చీపురుపల్లి
65. బోనెల రాములు, ఇందిరానగర్ కాలనీ, శ్రీకాకుళం
66. పాత్రుని ప్రమీల, సాయిరాం కాలనీ, కొత్తవలస, పార్వతీపురం మన్యం
67. కేవీఎస్ఎస్ భక్తవత్సలరావు, న్యూకాలనీ, శ్రీకాకుళం
68. తాడ్డి శంకరరావు, కొత్తవీధి, పార్వతీపురం
69. పుల్లెల వెంకటరమణ, మంగళవారంపేట, ఇచ్ఛాపురం
70. మేదరమెట్ల శ్రీకాంత్, గరికిపాలెం కాలనీ, రణస్థలం
71. పంచదార్ల శ్రీనివాసరావు, గొల్లవీధి, గాజులరేగ, విజయనగరం
72. మాచర్ల సూర్యనారాయణ, పెద్దవీధి, విక్రమపురం, వీరఘట్టం
73. ఆకెల్ల రామకృష్ణారావు, కొత్తవీధి, దాసన్నపేట, విజయనగరం
74. తంగుడు భారతి, సీతారాంనగర్, పలాస
75. మల్లా సురేంద్ర, మెయిన్ వీధి, బూరవెల్లి,
76. వైకుంఠం తులసి, బారకాసు వీధి, సాలూరు
77. జామి ప్రసాదరావు, ఫేజ్-3, ఉడాకాలనీ, విజయనగరం
78. పి.కావ్యశ్రీ, మెయిన్‌రోడ్, అప్పలరాజు హైస్కూల్ ఎదురుగా, రాగోలు
79. దాసరెడ్డి మౌళీశ్వరరావు, బూర్జ
80. బి.రమాకుమారి, నీలంపేట, పాలకొండ
81. గేదెల లక్ష్మి, మెయిన్‌వీధి, లైదాం పొందూరు
82. నటుకుల వెంకటేశ్వరరావు, పేర్లవారివీధి, శ్రీకాకుళం
83. ఐ.లక్ష్మణరావు, పల్లివీధి, కాశీబుగ్గ
84. గొట్టాపు ఆదినారాయణ, దాడితల్లి కాలనీ, బొబ్బిలి
85. బెహరా ఉమామహేశ్వరరావు, కొత్తవీధి, పార్వతీపురం
86. జె.నాగమణి, శివాజీనగర్, పలాస
87. గున్న ధనంజయలు, బాలిగాం, మందస
88. కె.శ్రీనివాసరావు, కమ్మవీధి, విజయనగరం
89. ఎస్.నాగమణి, శివాలయం వీధి, బొబ్బిలి
90. మొదలవలస రమేష్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, ఆమదాలవలస
91. వి.శ్రీనివాసరావు, దాసన్నపేట, ఇచ్ఛాపురం
92. కె.రేణుకాదేవి, జీఆర్‌వలస, కొమరాడ
93. లింగం అన్నాజీరావు, బెల్లుపడ కాలనీ, ఇచ్ఛాపురం
94. ఇప్పిలి హరిప్రసాద్, సత్యసాయి మందిరంవీధి, పాతపట్నం
95. పి.పూజితాకృష్ణ, కొత్తఅగ్రహారం, విజయనగరం
96. దువ్వా వల్లభరావు, పెద్దమ్మవారివీధి, మంచినీళ్లపేట
97. చెరువు శ్రీరామమూర్తి, ఏపీహెచ్‌బీ కాలనీ ఓల్డ్, శ్రీకాకుళం
98. జినగాల దేవేందర్, విజయదుర్గానగర్, సోంపేట
99. పి.హేమలత, రాగోలు
100. మామిడి యక్షితవర్మ, శతపతి వీధి, సాలూరు

ఐటీడీఏను ఏర్పాటు చేయండి

- పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి
- కదం తొక్కిన గిరిజనులు

శ్రీకాకుళం కలెక్టరేట్, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో గిరిజనుల కోసం మెళియాపుట్టి కేంద్రంగా ఐటీడీఏను ఏర్పాటు చేయాలని... ఎన్నికల సమయంలో నాయకులు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని ఏపీ గిరిజన సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కిల్లో సురేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐటీడీఏ ఏర్పాటు ద్వారా గిరిజనులకు న్యాయం జరుగుతుందని అన్నారు. మంగళవారం వందలాది మంది గిరిజనులు తరలివచ్చి..సీఐటీయూ, సీపీఎం నాయకులతో కలిసి స్థానిక కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. తమకు న్యాయం చేయాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ముందుగా ఆర్ అండ్ బీ బంగ్లా రోడ్డు వద్ద సమావేశమైన వారు ర్యాలీగా కలెక్టరేట్ వద్దకు చేరుకున్నారు. కలెక్టర్ తమ గోడును పట్టించుకోవాలంటూ నినదించారు. అనంతరం ర్యాలీగా వెళ్లి... స్థానిక జ్యోతిబా పూలే పార్కు వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో ధర్నా కొనసాగించారు. ఈ సందర్భంగా నాయకులు కిల్లో సురేంద్ర, సీపీఎం జిల్లా కార్యదర్శి డి.గోవిందరావు మాట్లాడుతూ గిరిజనులకు పోడు భూములపై పూర్తి హక్కులు కల్పిస్తూ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో గిరిజనులు అధికంగా గల 50 గ్రామాలను



కలెక్టరేట్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న గిరిజనులు

షెడ్యూల్‌గా ప్రకటించి, భూములకు రక్షణ కల్పించాలన్నారు. ఇప్పటికే బయటి వారు గిరిజనుల భూములను ఆక్రమించుకున్నారని, వాటిని ప్రభుత్వం తిరిగి అప్పగించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గిరిజన భూముల సంరక్షణకు ఏప్రిల్ 7న అన్ని మండల తహసీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. గిరిజన ప్రాంతాల్లో ఉద్యోగాలను స్థానిక యువతకే కేటాయించాలని... తమకు ప్రత్యేక డీఎస్సీని ప్రభుత్వం ప్రకటించాలని వారు డిమాండ్ చేశారు. బూర్జ, సరుబుజ్జిలి మండలాల్లో థర్మల్ పవర్ ప్లాంట్ నిర్మాణం చేయవద్దని అన్నారు. జీవో నెంబర్-3 ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. పలాస, మందస, మెళియాపుట్టి, సోంపేట, తదితర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున గిరిజనులు తరలి వచ్చి ధర్నాలో పాల్గొన్నారు. సిటు నాయకులు కె.శ్రీనివాస్, కె.నాగమణి, పి.తేజేశ్వరరావు, మోహనరావు, ఆదివాసీ గిరిజన సంఘం కార్యదర్శి నిమ్మక అప్పన్న, నాయకులు సవర కృష్ణ, సవర గురునాథ్, సవర ధర్మారావు, సవర ఫాల్గుణ, మందస జెడ్పీటీసీ సభ్యులు సవర లకియా, బాతుపురం సర్పంచ్ హరీష్, నౌగోడ సర్పంచ్ సబిత, రుషి, తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్యుని హుండీల ఆదాయం రూ.61లక్షలు

అరసవల్లి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ప్రత్యక్షదైవం, ఆరోగ్యప్రదాత అరసవల్లి సూర్యనారాయణ స్వామివారి హుండీల లెక్కింపు మంగళవారం ఆలయ అనివెట్టి మండపంలో జరిగింది. ఈవో యర్రంశెట్టి భద్రాజీ, ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. 42 రోజులకు గాను రూ.61,93,916 ఆదాయం లభించింది. ఇందులో నోట్ల రూపంలో రూ.59,18,645, చిల్లర ద్వారా రూ.2,75,271 లభించాయి. బంగారం 28 గ్రాములు, వెండి 2 కేజీల 400గ్రాముల 40మిల్లీ గ్రాములు, వచ్చాయి. ఈ కార్యక్రమంలో జిల్లా దేవదాయ శాఖ అధికారి ప్రసాద్ పట్నాయక్, ఆమదాలవలస గ్రూప్ దేవాలయాల ఈవో రవి, ఉమారుద్ర కోటేశ్వర స్వామి దేవాలయ ఈవో సుకన్య, తదితరులు పాల్గొన్నారు.



ఆదిత్యుని హుండీలను లెక్కిస్తున్న దృశ్యం

కూర్మనాథుని ఆదాయం రూ.15.15 లక్షలు..

గార, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): ప్రసిద్ధ శ్రీకూర్మనాథుని ఆలయ హుండీలను మంగళవారం తెరిచి లెక్కించారు. 62 రోజులకు గాను రూ.15.15లక్షల ఆదాయం సమకూరిందని ఇన్‌ఛార్జి ఈవో గురునాథరావు తెలిపారు. ఈ హుండీల లెక్కింపు ప్రక్రియలో దేవాలయ ప్రధాన అర్చకులు సీతారామ నరసింహాచార్యులు, దేవదాయ శాఖ అధికారి శ్యామలరావు, నర్సుబాబు, సిబ్బంది పాల్గొన్నారు.



కూర్మనాథుని ఆలయ హుండీలు లెక్కిస్తున్న దృశ్యం

ఏపీపీఎస్సీ పరీక్షలు ప్రారంభం

- నరసన్నపేట కేంద్రంలో గందరగోళానికి గురైన అభ్యర్థులు

నరసన్నపేట, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ఏపీపీఎస్సీ పరీక్షలు మంగళవారం ప్రారంభమయ్యాయి. నరసన్నపేటలోని కోర్ టెక్నాలజీ కేంద్రంలో అసిస్టెంట్ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ పరీక్షలు నిర్వహించగా అభ్యర్థుల్లో గందరగోళం ఏర్పడింది. నోటీసు బోర్డులో నెంబరు జాబితాలో నెంబరు తికమకగా ఉండడంతో అభ్యర్థులు అయోమయానికి గురయ్యారు. దీంతో అభ్యర్థులు నిర్వాహకుల దృష్టికి సమస్యను తీసుకువెళ్లడంతో నోటీసు బోర్డులో నెంబర్లను సరి చేసి ల్యాబ్ -1లో 120 మంది అభ్యర్థులు, ల్యాబ్-2లో 135 మంది, ల్యాబ్-3లో 65 అభ్యర్థుల జాబితా ప్రదర్శించారు. పరీక్ష కేంద్రంలోకి ఆలస్యంగా అనుమతించినా తొమ్మిది గంటల తరువాత వచ్చే అభ్యర్థులను అనుమతించలేదు. అలాగే ఉదయం 8 గంటల నుంచి కేంద్రంలోకి అనుమతించాల్సి ఉన్నప్పటికీ 8.25 గంటల వరకు అనుమతించకపోవడంతో అభ్యర్థులు రోడ్డుపై వేచి ఉండి ఎండలో ఇబ్బందులు పడ్డారు. సాంకేతిక లోపంతోనే కేంద్రంలోకి ఆలస్యంలో అనుమతిచ్చినట్లు నిర్వాహకులు చెబుతుతున్నారు.

సాగునీటి సమస్యపై రైతులతో చర్చ

మెళియాపుట్టి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): సాగునీటి చెరువు కోసం సుందరాడ, మాకనా పురం గ్రామాల మధ్య వివాదం జరుగుతుండడంతో మంగళవారం అధికారులు సందర్శించి రైతులతో మాట్లాడారు. రెండు రోజులుగా ఈ రెండు గ్రామాల రైతులు సాగునీటి విషయమై తగాదా పడుతూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో మంగళవారం తహసీల్దార్ బి.పాపారావు, ఎంపీడీవో ప్రసాద్‌పండా, ఎస్ఐ రమేష్ బాబు చెరువు వద్దకు రైతులను పిలిపించి మాట్లాడారు. అయితే ఇరు గ్రామాల రైతులు వెనక్కు తగ్గకపోవడంతో ఇరిగేషన్ అధికారులను పిలిచి మరలా సమావేశం నిర్వహిస్తామని తహసీల్దార్ తెలిపారు.



ఆదిత్యునికి కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

వైభవంగా ఆదిత్యుని కల్యాణం

అరసవల్లి, మార్చి 25(ఆంధ్రజ్యోతి): ప్రత్యక్షదైవం, ఆరోగ్య ప్రదాత అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారికి మంగళవారం వైభవంగా కల్యాణం నిర్వహించారు. ఫాల్గుణ బహుళ ఏకాదశిని పురస్కరించుకుని ఆలయ అనివెట్టి మండపంలో ప్రధాన అర్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలో మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారి కల్యాణం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో వై.భద్రాజీ, అర్చకులు ఇప్పిలి సాందీపశర్మ, దర్భముళ్ల శ్రీనివాసశర్మ, వివేక్‌శర్మ, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

అంబరాన్ని తాకిన సిరిమాను సంబరం

టెక్కలి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): పోలవరం గ్రామంలో తొమ్మిదేళ్లకు ఒకసారి నిర్వహించే సిరిమాను సంబరాలు మంగళవారం అంబరాన్ని తాకాయి. ఊకపోస్తే రాలనంతగా జనంతో పోలవరం కిక్కిరిసింది. ఉదయం రకరకాల పగటివేషాలతో గ్రామమంతా సందడి చేశారు. మధ్యాహ్నం మేళతాళాలు, మంగళ వాయిద్యాలు, డప్పు సందడులు మధ్య గ్రామమంతా సిరిమాను తిరిగింది. మహిళలు ముగ్గులతో పాసిపోలమ్మతల్లి వద్దకు బయలుదేరారు. సుమారు 5 గంటల పాటు గ్రామంలో సిరిమాను సందడి చేసింది. సిరిమాను ఉత్సవాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల జనం పెద్దఎత్తున తరలివచ్చారు. పాసిపోలమ్మ ఆలయం వద్ద భక్తులు పెద్ద ఎత్తున చేరడంతో అమ్మవారి పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా కొనసాగాయి. భక్తులు మొక్కులు చెల్లించారు. పరిసర గ్రామాల ప్రజలు బంధువులతో రోడ్లన్నీ కిక్కిరిశాయి.



సిరిమానును ఘటాలతో ఊరేగిస్తున్న దృశ్యం



దర్శనం కోసం క్యూలో ఉన్న భక్తులు

అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తులు

పొందూరు, మార్చి 25(ఆంధ్రజ్యోతి): పొందూరు గ్రామదేవత పైడితల్లి జాతర సందర్భంగా అమ్మవారి దర్శనానికి చివరిరోజు మంగళవారం భక్తులు పోటెత్తారు. వేకువ జామున ప్రత్యేక పూజల అనంతరం భక్తులకు దర్శనానికి అనుమతించారు. దర్శనం కోసం భక్తులు క్యూలైనులలో బారులు తీరారు. ఎండతీవ్రత ఉండడంతో భక్తులు క్యూలలో ఉక్కపో తతో ఇబ్బంది పడాల్సి వచ్చింది. భక్తుల కోసం అలయకమిటీతో పాటు పట్టణ వాసులు, స్వచ్ఛంద సంస్థలు మజ్జిగ, మంచినీటి సౌకర్యం కల్పించారు. మధ్యాహ్నం, రాత్రి కమిటీతో పాటు ఎంపీటీసీ చల్లమాంబ కుటుంబం భోజన ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే కూన రవికుమార్ సతీమణి, మాజీ ఎంపీపీ ప్రమీల అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.

తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారంపై దృష్టి

- కొండలపైకి వెళ్లి అధికారుల పరిశీలన

మెళియాపుట్టి, మార్చి 25 (ఆంధ్రజ్యోతి): మెళియాపుట్టి మండల కేంద్రానికి దూరంగా, టెక్కలికి దగ్గరగా మూడు కొండల్లో ఉన్న అడ్డివాడ గ్రామానికి ఆరేళ్ల తరువాత అధికారులు వెళ్లి సమస్యలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ఈనెల 11న 'ఆంధ్రజ్యోతి'లో 'కొండ గ్రామాలకు నీరేది?' శీర్షికతో కథనం వచ్చిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో మంగళవారం ఎంపీడీవో నర్సింహప్రసాద్‌పండా, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ ఉదయ్‌తో పాటు పలువురు సిబ్బంది కొండపైకి నడుచుకుంటూ ఎక్కారు. గ్రామానికి శాశ్వతంగా నీటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై పరిశీలించారు. మూడు కిలోమీటర్ల దూరం నుంచి వస్తున్న ఊటనీరు సైతం పైపులు పాడవంతో ఎప్పుడూ లేని విధంగా తాగునీటికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో వారు స్పందిస్తూ.. రిగ్గు బోరు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామానికి తాత్కాలికంగా ట్యాంకర్‌తో నీటి సరఫరా చేస్తామన్నారు. పాఠశాల లేక పిల్లలు కొండలు దిగి నర్సింగపల్లికి వెళ్లాల్సి వస్తోందన్నారు. వచ్చే ఏడాది నుంచి గ్రామంలో పాఠశాల ఏర్పాటు చేస్తామన్నారు. అధికారులు వచ్చి సమస్యల పరిష్కారానికి హామీ ఇవ్వడంతో గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్



అడ్డివాడ గ్రామానికి వెళుతున్న అధికారులు